క్లుప్తంగా

రికార్డుల పరిశీలన

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో మంగళవారం లెప్రసీ సర్వేను అదనపు జిల్లా వైద్యాధికారి సుధారాజేంద్రప్రసాద్ పరిశీలించారు. వైద్య సిబ్బంది చేపట్టిన సర్వేతీరునూ పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. అంతకు ముందు కేశవపట్నం పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలించారు. వెంట వైద్యాధికారి శ్రావణ్‌కుమార్, ఏఎన్‌ఎం శ్రీవాణి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్యుత్ సమస్యలు తలెత్తవు

మానకొండూర్: వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని, సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటున్నట్లు విద్యుత్‌శాఖ ఎస్‌ఈ రమేశ్‌బాబు తెలిపారు. మండలంలోని కొండపల్కల విద్యుత్ సబ్‌స్టేషన్‌లో రెండు ఫీడర్లకు ఒకే బ్రేకర్ ఉండగా ప్రతి ఫీడర్‌కు ప్రత్యేకంగా బ్రేకర్లను ఏర్పాటు చేశారు. ఎస్‌ఈ రమేష్‌బాబు బ్రేకర్లను పరిశీలించి మాట్లాడారు. గతంలో రెండు ఫీడర్లకు ఒకే బ్రేకర్‌తో చాలా ఇబ్బందులు ఏర్పాడ్డాయని, సపరేట్ ఫీడర్లకు ఎస్టిమేట్ వేసి బ్రేకర్లు ఏర్పాటు చేశామని, రైతులకు చాలా ఉపయోగకకరంగా ఉంటుందన్నారు. రైతులు విద్యుత్ సమస్యలు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో డీఈ టెక్నికల్ ఉపేందర్, డీఈ ఆపరేషన్ రూరల్ తిరుపతి, ఏఈ లక్ష్మణమూర్తి, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

జమ్మికుంట: ఇసుక అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని మంగళవారం కేసు నమోదు చేశామని టౌన్ సీఐ రవి తెలిపారు. మండలంలోని గండ్రపల్లి గ్రామానికి చెందిన తాటికంటి జగదీశ్వర్‌రావు, లింగంపల్లి పాపారావు అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న క్రమంలో మున్సిపల్ పరిధి కొత్తపల్లి వద్ద పట్టుకున్నామని వివరించారు.

స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో రమేశ్‌బాబు

జమ్మికుంట: మున్సిపల్ డంపింగ్ యార్డు పరిధిలోని ప్రభుత్వ స్థలాన్ని హుజూరాబాద్ ఆర్డీవో రమేశ్‌బాబు మంగళవారం పరిశీలించారు. స్థలాన్ని గతంలో ఆటోనగర్ పేరుతో లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయగా కొంత మంది ఇళ్లు నిర్మించుకున్నారు. అదే క్రమంలో డంపింగ్‌యార్డు నిర్వహణకు స్థలాన్ని కేటాయించారు. స్థలంపై లబ్ధిదారులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో స్థలాన్ని పరిశీలించారు. నివేదిక ఉన్నతాధికారులకు అందజేయనున్నామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమేశ్, మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్, టీపీవో శ్రీధర్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ



మాట్లాడుతున్న మాదుగుల ఓదెలు

హుజూరాబాద్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని ఆల్ ఇండియా అంబేడ్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాదుగుల ఓదెలు అన్నారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ పార్క్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మాదిగల చిరకాల ఆకాంక్ష కోసం 30 ఏళ్ల పాటు అలుపెరగని పోరాటాలు చేయడం ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందన్నారు. నియోజకవర్గంలో తొలిసారిగా ప్రవేశపెట్టిన దళితబంధు పథకం రెండో విడత నిధులు లబ్ధిదారులకు మంజూరు కాలేదని, ప్రభుత్వం వెంటనే స్పందించి నిధులు మంజూరు చేసి దళితుల అభివృద్ధికి సహకరించాలని కోరారు. సమావేశంలో నాయకులు అంతడుపుల బాబు,రుద్రారపు రామచంద్రం,డాక్టర్ తడికమళ్ళ శేఖర్, బొడ్డు ఐలయ్య, అరికిళ్ళ ఐ లయ్య, చౌడమల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

కృత్రిమకాలు అందజేత

జమ్మికుంట: మున్సిపల్ పరిధి అంబేడ్కర్ కాలనీకి చెందిన కార్మికుడు వడ్లూరి పోచయ్య ఇటీవల ప్రమాదవశాత్తు కుడికాలు కోల్పోయాడు. దీంతో ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్‌ను సంప్రదించగా ఫౌండేషన్ మార్గదర్శకుడు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ చొరవతో భగవాన్ మహవీర్ ట్రస్ట్ హైదరాబాద్ సౌజన్యంతో పోచయ్యకు సుమారు రూ.30 వేల విలువ గల జైపూర్ పూట్(కృత్రిమ కాలు)ను అందించారు. గుణసాగర్ మాట్లాడుతూ... పదేళ్లుగా ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ పరికపండ్ల నరహరి ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాలో విద్య, వైద్యం, ఉపాధి కార్యక్రమాలతోపాటు సేవ చేస్తున్నారని, నిరుపేదలు, ప్రమాదాల బారిన పడి కాలు కోల్పోయినవారు సంప్రదించాలన్నారు. కృత్రిమ కాలు అందజేయడం పట్ల కుటుంబ సభ్యులు ఆలయ ఫౌండేషన్ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సమ్మర్ సవాల్

- తాగునీటి ఎద్దడి నివారణే లక్ష్యంగా ప్రణాళికలు
- పైపులైన్ల ఏర్పాటు, లీకేజీల గుర్తింపు
- ఇటీవల మిషన్ భగీరథ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



మంచినీటి బావిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, అధికారులు (ఫైల్)

మానకొండూర్: ఎండలు ముదురుతున్నాయి.. భూగర్భ జలాలు రోజురోజుకు అడుగంటి పోతున్నాయి. నిన్న, మొన్నటి వరకు సాగునీటికి అనేక ఇబ్బందులు తలెత్తాయి. అడపాదడపా కాలువల ద్వారా వచ్చిన సాగునీటితో ఎలాగోలా పంటలు చేతికందుతున్నా వేళ తాగునీటి సమస్య తలెత్తనుంది. ఈ ముప్పునుంచే బయట పడేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. నియోజకవర్గంలో ఎక్కడ కూడా తాగునీటి ఎద్దడి ఇబ్బందులు తలెత్తకుండా మిషన్ భగీరథ అధికారులతో స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఇటీవల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏ గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు ఉన్నాయో తెలుసుకున్నారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీంతో తాగునీటి ఎద్దడి నివారణే లక్ష్యంగా అధికారులు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. ఇప్పటికే అధికారులు క్షేత్ర స్థాయిలో తాగునీటి సమస్యలను గుర్తించారు.

మరమ్మతు పనుల గుర్తింపు

ప్రతి గ్రామంలో తాగునీటి అడ్డంకులను అధికారులు గుర్తించారు. మంచినీటి ట్యాంకులు, బావులు పరిశీలించి వాటి పరిస్థితిని సమీక్షించారు. ట్యాంకుల లీకేజీ, చేపట్టాల్సిన మరమ్మతు పనులను గుర్తించారు. అలాగే తాగునీటి పైపులైన్ డ్యామేజీ, లీకేజీలు, కొత్త పైపులైన్లు ఎక్కడెక్కడ వేయాలో ఏ మేరకూ పైపులైన్లు అవసరమో కొలతలు వేసి నివేదిక తయారు చేశారు. బోర్‌వెల్స్ మరమ్మతు, అలాగే నూతన బోర్లు, చెడిపోయిన చోట ల్యాండర్స్ రిపేర్స్, గేటు వాల్వ్, ఇన్‌ల్యాండర్స్ రిపేరు తదితర పనులను గుర్తించి, మరమ్మతులకు అయ్యే ఖర్చును ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందజేశారు.

నిధుల కోసం ప్రతిపాదనలు

తాగునీటి అవసరాలను తీర్చేందుకు అవసరమైన మరమ్మతు పనులు చేపట్టేందుకు అధికారులు పనులు గుర్తించి, నిధుల కోసం అంచనాలను తయారు చేసి, నివేదికను ప్రభుత్వానికి పంపారు. తిమ్మాపూర్ మండలానికి ఇప్పటికే నిధులు మంజూరుకాగా పనులు చేపట్టారు. మానకొండూర్, శంకరపట్నం, గన్నేరువరం మండలాలకు రూ.71.40 లక్షలు మంజూరైనట్టు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రకటనలో తెలిపారు. మరమ్మతు పనులు చేపట్టి వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా తగు జాగ్రత్తలు చేపట్టనున్నామని మిషన్ భగీరథ అధికారులు తెలిపారు.



మానకొండూర్: మండలంలోని ఖాదర్‌గూడెం స్టేజీ వద్ద గతంలో అధికారులు ఏర్పాటు చేసిన గ్రామబోర్డు నేషనల్ హైవే నిర్మాణంలో భాగంగా తొలగించి పక్కనే పడేశారు. మళ్లీ బోర్డును ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
అశోక్, పంచాయతీ కార్యదర్శి సెల్ నంబర్: 9000882009

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

బాలల సంరక్షణ అందరి బాధ్యత

మానకొండూర్‌రూరల్: బాలల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని తహసీల్దార్ రాజేశ్వరి అన్నారు. మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండల బాలల పరిరక్షణ కమిటీ అవగాహన సదస్సు నిర్వహించారు. పిల్లలను బడికి పంపించాలని, బాలకార్మికులను గుర్తించి విద్యాబుద్ధులు నేర్పించాలని, అనాథ పిల్లలకు రక్షణ కల్పించాలన్నారు. చదువురాని తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇవ్వాలని, పిల్లలను చైతన్యవంతులుగా తయారు చేయాలన్నారు. సీడీపీవో శ్రీమతి, ఎంపీడీవో వరలక్ష్మి, డాక్టర్ సల్మాన్, సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు ఎన్.విజయ, కె.అరుణ, ఎస్సై క్రాంతి పాల్గొన్నారు.

హుజూరాబాద్: బాల్య వివాహాల కట్టడికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల బాలల పరిరక్షణ కమిటీ సమావేశంలో కమిటీ బాధ్యులు మాట్లాడారు. సమావేశంలో తహసీల్దార్ కనకయ్య, ఎంపీడీవో సునీత, ఎంపీవో సతీశ్‌కుమార్, ఏపీఎం తిరుపతి, మండల సమైక్య అధ్యక్షురాలు సుజాత తదితరులు ఉన్నారు.

జమ్మికుంట: ఎంపీడీవో కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్, అదనపు కలెక్టర్ కిరణ్‌ప్రకాశ్ అధ్యక్షతన బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు.

- **మహిళలకు ఈ ఆటో డ్రైవింగ్ శిక్షణ**

తిమ్మాపూర్: కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ, హైదరాబాద్ ఆధ్వర్యంలో ఎల్ఎండీ కాలనీలో దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో మహిళలకు ఈ ఆటో డ్రైవింగ్ శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా మేనేజర్ సుధారాణి తెలిపారు. ఎంవోడబ్ల్యూవో సోషల్ ఇన్సియేటివ్ ఫౌండేషన్ ద్వారా ఉమ్మడి జిల్లాలోని 18 నుంచి 45 ఏళ్లలోపు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు శిక్షణ ఇస్తామని వివరించారు. వివరాలకు 9347114396, 9849787823 నంబర్లు సంప్రదించాలని పేర్కొన్నారు.

నియామకం

తిమ్మాపూర్: తెలంగాణ నాయీబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా కోశాధికారిగా తమ్మాల శ్రీనివాస్ నియామకమయ్యారు. జిల్లా అధ్యక్ష, ప్రధా కార్యదర్శి మొండయ్య, సంపత్ ఉత్తర్వులు జారీ చేశారు. సంఘం నియమ నిబంధనలు, చేయబోయే కార్యక్రమాల్లో పాల్గొని జిల్లా నాయీ బ్రాహ్మణ సంఘానికి, సంఘీయులకు సేవలు అందిస్తూ సంఘం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. నియామకానికి కృషి చేసిన సంఘం సభ్యులకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.


సాగునీరు విడుదల చేయాలని వినతి

శంకరపట్నం: ఏప్రిల్ చివరి వరకు సాగునీరు విడుదల చేయాలని మండలంలోని తాడికల్ డిస్ట్రిబ్యూటరీ కార్యాలయంలో రైతులు వినతిపత్రం అందించారు. ఎల్ఎండీ ప్రాజెక్ట్ నుంచి మార్చి 31వరకు వారబందీ నీటిని విడుదల చేసి నిలుపదల చేస్తామని అధికారులు ప్రకటించడంతో పంటలు ఎండిపోతాయన్నారు. ప్రస్తుతం వరి పొట్టదశలో ఉందని, ఏప్రిల్ చివరి వారం వరకు నీరు విడుదల చేస్తేనే పంటలు పండుతాయని, ఈ నెల చివరన నీటిని నిలుపదల చేస్తే పంటలు ఎండిపోతాయని, నీటిని విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో కుమార్, సమ్మయ్య, తిరుపతి, రవి, వెంకటయ్య తదితర రైతులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న రైతులు


పదేళ్లలో విద్యావ్యవస్థను విచ్ఛిన్నం చేశారు



మాట్లాడుతున్న మేడిపల్లి సత్యం

గంగాధర: కేజీ టు పీజీ విద్యను ప్రారంభిస్తామని చెప్పి గత పదేళ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను విచ్ఛిన్నం చేసిందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అసెంబ్లీలో మండిపడ్డారు. మంగళవారం అసెంబ్లీ సమావేశంలో విద్యావ్యవస్థపై మాట్లాడాడు. కేసీఆర్ తీరుతో విద్యావ్యవస్థ రెండు దశాబ్దాలు వెనక్కి పోయిందన్నారు. రెండు నుంచి ఐదోతరగతి చదువుతున్న 82శాతం విద్యార్థులకు రెండోతరగతి పుస్తకం చదవడం రావడం లేదన్నారు. 8వ తరగతి చదువుతున్న 65శాతం మంది విద్యార్థులకు బేసిక్ మ్యాథమెటిక్స్‌పై అవగాహన లేదన్నారు. సెకండరీ విద్య తరువాత డ్రాప్‌అవుట్‌లో తెలంగాణ మొదటిస్థానంలో ఉందన్నారు. గత పాలకులు కార్పొరేట్ విద్యను ప్రోత్సహించి ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యమిస్తూ రూ.23వేల కోట్లు కేటాయించిందన్నారు. 11వేల మంది టీచర్లను నియమించడంతో పాటు పదోన్నతులు, బదిలీలు చేపట్టిందని వివరించారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న బస్వయ్య

శంకరపట్నం: మండలంలోని కన్నాపూర్ గ్రామంలో మంగళవారం సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధక్షుడు బస్వయ్య ప్రారంభిచారు. కార్యక్రమంలో విండో మాజీ చైర్మన్ పాపిరెడ్డి, మాజీ సర్పంచ్ సదానందం, కుమార్, రవీందర్ రెడ్డి, పవన్‌కుమార్ తదితరులున్నారు.

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు



శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం బ్రిడ్జి వద్ద జాతీయ రహదారిపై స్పీడ్ బ్రేకర్లను కేశవపట్నం ఎస్సై రవి జాతీయ రోడ్డు నిర్మాణ సంస్థతో మంగళవారం ఏర్పాటు చేయించారు. ఇటీవల రెండు బైక్‌లను కంటెయినర్ ఢీకొనడంతో తండ్రీకొడుకులు మృతిచెందిన విషయం తెలిసిందే. ప్రమాద స్థలాన్ని హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌జీ పరిశీలించి బస్టాండ్ నుంచి ముత్తారం క్రాస్ వరకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

- **ఆశా వర్కర్ల నిరసన**

గంగాధర: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్లు కరీంనగర్–జగిత్యాల ప్రధాన రహదారిమండలంలోని మధురానగర్ చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహం వద్ద మంగళవారం కళ్లకు గంతలతో నిరసన తెలిపారు.

శంకరపట్నం: కేశవపట్నంలో వద్ద ఆశాకార్యకర్తలు కళ్లకు గంతలతో నిరసన తెలిపారు.

వీణవంక: శాంతియుతంగా నిరసన తెలపడానికి హైదరాబాద్‌కు వెళ్తున్న ఆశాకార్యకర్తలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం మాట్లాడారు.

- **వీవోఏల ముందస్తు అరెస్టు**

మానకొండూర్: చలో హైదరాబాద్‌కు బయలుదేరిన వీవోఏలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

గన్నేరువరం: మండలంలోని వీవోఏలను పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

శంకరపట్నం: డిమాండ్ల సాధనకు కమిషనర్ కార్యాలయం ముట్టడికి వెళ్లకుండా వీవోఏలను కేశవపట్నం పోలీసులు అరెస్ట్ చేశారు.

జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

జమ్మికుంట: మండలంలోని కోరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని ఇంజం రీతిక జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ జిట్టబోయిన శ్రీను తెలిపారు. ఈ నెల 26 నుంచి 29వరకు ఉత్తరప్రదేశ్‌లో జరిగే 47వ జాతీయ హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొననుందని, విద్యార్థిని ఎంపిక పట్ల మంగళవారం హెచ్‌ఎం మిడిదొడ్డి సమ్మయ్య, టీచర్లు రాజయ్య, దేవదాస్, ప్రకాశ్, శ్రీనివాస్, నరహరి, రాజు, రవికాంత్‌రాజ్, శ్రీనివాస్‌రెడ్డి, పద్మ, సవంత్, శ్రీమాన్, గీత, గ్రామస్తులు, క్రీడాకారులు అభినందించారు.

ఆకట్టుకున్న బుర్ర కథ



చొప్పదండి: పట్టణంలోని మార్కెట్ చౌరస్తాలో మంగళవారం జవహర్ నవోదయ విద్యార్థుల బుర్రకథ అందరినీ ఆకట్టుకుంది. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను బుర్రకథ రూపంలో వినిపించారు. స్థానికులు, ప్రజలు ఆసక్తిగా విన్నారు.

నియామక పత్రం అందజేత



నియామకపత్రం అందుకుంటున్న శ్రీనివాస్

వీణవంక: ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని బేతిగల్ గ్రామానికి చెందిన అంబాల శ్రీనివాస్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు మురారి బుద్ధారం, ఉపాధ్యక్షుడు జిర్లపెల్లి రాజు ఉత్తర్వులు జారీ చేశారు. నియామకానికి కృషి చేసిన కార్మిక సంఘం నాయకులు, వివిధ ప్రజాప్రతినిధులకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని శ్రీనివాస్ పేర్కొన్నారు.

అంగడి వేలం వాయిదా

జమ్మికుంట: జమ్మికుంట మున్సిపల్ పరిధిలో పశువులు, తైబాజార్ అంగడి నిర్వహణకు నిర్వహించిన వేలం వాయిదా పడిందని కమిషనర్ ఎండీ అయాజ్ మంగళవారం తెలిపారు. వేలంకు 9 మంది మాత్రమే హాజరయ్యారని, కోరం లేనందున ఈ నెల 27వ తేదీకి వాయిదా వేశామన్నారు. ఆసక్తి గలవారు రూ.రెండు లక్షల డీడీ, నోడ్యూ సర్టిఫికెట్, సాల్వేన్సీ సర్టిఫికెట్లతో ఈ నెల 26 సాయంత్రం వరకు సమర్పించి వేలంలో పాల్గొనాలన్నారు.

చలివేంద్రం ప్రారంభం

వీణవంక: మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీడీవో శ్రీధర్, ఎంపీవో సురేందర్ ప్రారంభించారు. ఎండ తీవ్రత నుంచి ఉపశమనం కోసం చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జీపీ కార్యదర్శి యశోద, తదితరులు ఉన్నారు.

సారూ.. ఇదేం తీరు



శంకరపట్నం: రెవెన్యూ పనులు చేయాల్సిన సిబ్బంది మంగళవారం సాయంత్రం తహసీల్దార్ కారు కగడం చర్చానీయాంశమైంది. కార్యాలయం ఎదుట బోర్‌మోటార్ కారు కడిగారు. ప్రభుత్వం వేతన పొందుతున్న సిబ్బంది కార్యాలయం ఆవరణలోనే అధికారి కారు శుభ్రం చేయడంపై కొంతమేరకు విమర్శలు వెలువడ్డాయి. ఈ విషయమై తహసీల్దార్ భాస్కర్‌ను వివరణ కోరగా ఇటీవల బోర్ మోటార్‌తో ఎండిపోతున్న చెట్లకు నీరు పట్టమని సిబ్బందికి చెప్పానని, కారు కడగమని చెప్పలేదన్నారు.

న్యాయవాదుల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

హుజూరాబాద్: హైదరాబాద్‌కు చెందిన న్యాయవాది ఇజ్రాయిల్‌పై పాశవికంగా దాడి చేసి హత్య చేసిన హంతకుడిని కఠినంగా శిక్షించాలని కోరుతూ హుజూరాబాద్ బార్ అసోసియషన్ అధ్యక్షుడు గొస్కుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం న్యాయవాదులు విధులను బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. న్యాయవాదులపై జరిగే దాడులను అరికట్టేందుకు న్యాయవాదుల పరిరక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. నిరసనలో బార్ అసోసియేషన్ కార్యదర్శి మట్టెల తిరుపతి, ఉపాధ్యక్షుడు బండి రమేశ్, న్యాయవాదులు భగవాన్‌రెడ్డి విజయరెడ్డి, ముక్కెర రాజు, శ్రీధర్ బాబు, లక్ష్మణమూర్తి, బత్తుల తిరుపతి, విక్రం, ముచ్చ దివ్య, భానుకిరణ్, హరికిషన్, రాజేశ్, అనిల్, రవి, కళ్యాణ్, శ్రావణ్, జక్కుల శ్రీనివాస్ తదితరులున్నారు.

కేంద్ర హోంశాఖ సహాయమంత్రిపై ఫిర్యాదు



ఎస్సై రాజేశ్‌కు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

చిగురుమామిడి: మాజీ సీఎం కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్‌పై బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. బీదర్‌లో కేసీఆర్ కుటుంబం నకిలీ కరెన్సీ ప్రింటింగ్ ప్రెస్ నడుపుతున్నారని నిరాధార ఆరోపణలు చేసినందును ఫిర్యాదు చేశామన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్‌ఎస్ మండలశాఖ అధ్యక్షుడు మామిడి అంజయ్య, మాజీ సర్పంచ్ బోయిని శ్రీనివాస్, నాయకులు పెనుకుల తిరుపతి, మాంకాలి కొంరయ్య, నాగెల్లి రాజిరెడ్డి పలువురు ఉన్నారు.

చదువుతోపాటు సామాజిక సేవల్లో ముందుండాలి

చిగురుమామిడి: విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ఎస్సై బి రాజేశ్ అన్నారు. మంగళవారం మండలంలోని నవాబుపేట్ ఉన్నత పాఠశాలలో వాగేశ్వరీ డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, చట్టాలపై అవగాహన లేక తప్పులు చేస్తున్నారని, వలంటీర్లు పాఠశాల ఆవరణలోని చెత్తాచెదారం తొలగించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చెన్నోజు రమణాచారి, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ నందగిరి స్వప్న, హెచ్‌ఎం రాజయ్య, పంచాయతీ కార్యదర్శి సంపత్, ప్రణతి ఫౌండేషన్ చైర్మన్ బోయిని వంశీకృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

రామడుగు: రామడుగు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కె. రాజును మంగళవారం కాంగ్రెస్ పార్టీ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజీ హరీశ్, నాయకులు బొమ్మరవేని తిరుపతి, కోల రమేశ్, ఎల్కపల్లి లచ్చయ్య, పంజాల శ్రీనివాస్‌గౌడ్, చిలుముల రాజయ్య, తడగొండ శంకర్, ద్యావ సంజీవ్ పలువురు పాల్గొన్నారు.

సైకిళ్ల పంపిణీ



సైకిళ్లు పంపిణీ చేస్తున్న సంస్థ ప్రతినిధులు

చొప్పదండి: చొప్పదండి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు డబ్ల్యూడీడబ్ల్యూఎస్ సంస్థ సహకారంతో మంగళవారంసైకిళ్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు సంస్థ ప్రతినిధులు సహకారం అందజేయడంపై ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డబ్ల్యూడీడబ్ల్యూఎస్ కార్యదర్శి జమున, సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అభినందనలు



సన్మానిస్తున్న రామయ్య, టీచర్లు

గన్నేరువరం: మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు టీచర్ పబ్బ జ్యోతిలక్ష్మి తెలుగు వెలుగు సాహితీ వేదిక ద్వారా హుస్నాబాద్‌లో ఉగాది పురస్కారం అందుకుంది. ఈసందర్భంగా మంగళవారం పాఠశాలలో మండల విద్యాధికారి రామయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు జ్యోతిలక్ష్మిని సన్మానించి అభినందనలు తెలియజేశారు.

- **విద్యుత్‌వైరు చోరీ**

గంగాధర: మండలంలోని చర్లపల్లి(ఆర్) గ్రామంలో వరదకాలువకు ఏర్పాటు చేసిన వ్యవసాయ మోటార్ల విద్యుత్ వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారని రైతులు తెలిపారు. సోమవారం రాత్రి కాపర్ వైర్ కోసం విద్యుత్ వైరును కత్తిరించి ఎత్తుకుపోయారు. గతంలోను వరద కాలువకు ఏర్పాటు చేసిన కరెంట్ మోటార్ల వైరును చాలాసార్లు దొంగిలించారని రైతులు పేర్కొన్నారు.

- **భాగవత సప్తాహ మహోత్సవం**

మానకొండూర్: భగవంతుని ఆరాదనతోనే సకల సంపదలు కలుగుతాయని, అభినవశుఖ, పురాణ వాచస్పతి, శ్రీమాన్ శ్రీనంబి వేణుగోపాలచారి అన్నారు. మండలంలోని గంగిపల్లి గోపాల మురళీకృష్ణ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న భాగవత సప్తాహ మహోత్సవం సందర్భంగా ప్రవచనాలు చేశారు. భక్తులు భాగవత కథామృత శ్రవణం, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రమేశ్‌రావు రేణుక, దంపతులు, రామ్‌గోపాల్‌రావువర్మా కుటుంబ సభ్యులు, కవిత, గ్రామపెద్దలు, పండితులు పాల్గొన్నారు.